

# స్వయంకృతం

[illegible]

ప్లాట్‌ఫారం నిండా జనం ఎందరో వందరగా వున్నారు. పెట్టెల్నీ, పరుపు చుట్టల్నీ, చేతిసంచుల్నీ, మనుష్యుల్నీ, తప్పించుకుంటూ ఆలోచిస్తూ నడుస్తున్న రామారావు, కాలుమీద నడుస్తూ బాలెన్సు తప్పి క్రిందపడిన వానిలా, కాలికి తగిలిన లెదర్ బాక్స్‌తో తూల్లిపడబోయి తమాయించుకున్నాడు. ఆ బాక్స్ మల్లె పూలకుప్పవలె మృదువుగా, అడదాని అసూయవలె మంచుగడ్డలా తగిలింది. దీనికి కొంచం దూరంలో చిన్నకొండవలె వుంది పెద్ద హోల్డింగ్. వీటి తాలుకు యజమాని సూటువాలా ప్రక్కనే నించున్నాడు. ఎర్రగా, బొద్దుగా, ముద్దుగావున్న ఆపిల్ పండుకి అందంగా రెండునల్లటి మరకలున్నట్లు ఎర్రని అతని మొహంపై నల్లటి కళ్లద్దాల జోడు కొనతేలిన ముక్కు మొదట్లో వించున్నది. సీటు క్రింద మెరుస్తున్న తెల్లని యిసుకవలె వెనక్కిదువ్విన పలుచని జుత్తు మధ్య మధ్య అతని తల విచిత్రంగా మెరుస్తున్నది. నీలిరంగు సూట్, ఎర్రని నెక్‌టై, బయటికి కనబడుతున్న కోటు జేబులోని చేరుమాలు, పెదిమల మధ్య వెలుగుతున్న సిగరెట్ అతను పెద్ద ఆఫీసరని, బాగా డబ్బున్నవాడని చెప్పక చెబుతున్నాయి.

ఆ సూట్‌వాలాని చూస్తూ మెరుపు లాంటి ఆలోచనతో ఉలిక్కిపడ్డాడు రామారావు. గాభరాలో మొహం తుడుచుకున్నాడు. 'అవును తప్పదు. యింకేం చేస్తావ్? కాని సంపాదనలేని నువ్వెందుకు పెండ్లి చేసుకున్నావ్? పెళ్లానికి పదిపైసల పూలు కొనాలంటే నాన్నని అడగాలి. ఆయన దగ్గర మాత్రం డబ్బెక్కడది? ఇంకా ఏదగవలసిన వాళ్లు ఆరుగురున్నారు. అయినా ఎంత కాలమని యిస్తారు? నీకు విశ్వవిద్యాలయం వారిచ్చిన డిగ్రీసర్టిఫికెట్, నీ తెలివి తేటలు ఎందుకూ పనికి రాకుండా పోతున్నాయి. ఇంకా ఆలోచిస్తా వెందుకు? నేను చెప్పినట్లువిను, నీకిక ఉద్యోగంరాదు—' అంటూ ఆందోళనపు ఆలోచన వెలువరించింది మనసు. అతని వ్రక్రపు ఆలోచనల్ని ఆపేది వివేకంగా అంది బుద్ధి 'మిత్ర [illegible]

[illegible]

తీయడం. ఒక్కసారి దొంగవైతే ఆ ఊబి నుండి యిక తప్పించుకోలేవు. దానివల్ల నీకు సుఖం తాత్కాలికం, ఎప్పుడో ఒకప్పుడు శిక్ష అనుభవించక తప్పదు—'

'నిన్ను దొంగగా బ్రతకమని నేను చెప్పడంలేదు. కఠిన దారిద్ర్యం అనుభవిస్తున్నావు. డబ్బు అవసరం నీకుంది, అందుకే నాలుగు డబ్బులు దొంగిలించి; ఎక్కడైనా లంచమిచ్చి మంచి ఉద్యోగం సంపాదించుకో, ఇందులో తప్పేమీలేదు—' అనే మనసులో ఆలోచనలకి అడ్డువస్తూ 'నువ్వు ఆవేశపడకు, చేజేతులా భవిష్యత్‌ని పాడుచేసుకోకు. నువ్వు దొంగవికాకు. చిక్కుల్లో చిక్కుకోకు—' అనే బుద్ధి హెచ్చరికని లక్ష్యపెట్టకుండా 'నువ్వు ధైర్యం చేయాలి, రిస్క్ తీసుకోవాలి. అప్పుడే నీకు ఆనందం, నీమీద ఆధారపడిన వాళ్ళకి సుఖం. నువ్వు దొంగవికాక తప్పదు. డబ్బు సంపాదనకి యింకో మార్గం లేదు.' అనేమనసు హితబోధతో అతని మస్తిష్కం వేడెక్కింది.

అంతవరకు తెల్లని ఎండకాసిన ఆకాశంలో నల్లటిమేఘాలు కమ్ముకుంటున్నాయి. దూరంగా సుడిగాలికి రోడ్డుమీది చెత్తా, చెదారం, అయిదారు అడుగుల ఎత్తులో గిర్రున తిరుగుతోంది.

'మీది ఈవూరా?' అన్నాడు సూట్‌వాలా ఆంగ్లంలో, రామారావుని ఉద్దేశించి.

# స్వయంకృతం

'కాదు' అన్నాడు విక్షిప్తంగా రామారావు.

'ఎక్కడికి వెళ్తున్నారు?'

'గుంటూరు'

'ఈవేళ బండి అరగంట లేటుట. వాన వచ్చేట్లుంది' అన్నాడతను తిరిగి సిగరెట్‌ని బూటుకాలి క్రింద నలుపుతూ.

'అవును. యిప్పుడే నాకు తెలిసింది'


'మీకేమీ అభ్యంతరం లేకపోతే నా బెడ్డింగ్, లెదరుసూట్‌కేసూ చూస్తూ వుండండి. నేను కాఫీ త్రాగి హిగ్గిన్ బాదమ్స్‌లో ఏమైనా మేగజైన్స్ తెచ్చుకుంటాను' అన్నాడు సూట్‌వాలా రామారావు మొహాన్ని చదువుతూ.

'వెళ్ళిరండి. నేనిక్కడే వుంటాను' అన్నాడు అనాలోచితంగా.

'థాంక్స్' అంటూ రామారావు వొంక ఒకసారి చూసి సిగరెట్ వెలిగించి కదిలాడు సూట్‌వాలా.

రామారావు మనసు తిరిగి కల్లోలమయింది.

'వెతకబోయిన తీగె కాలికి తగిలింది. ఆయన వెళ్ళిపోతున్నాడు. అదిగో ఓవరు బ్రిడ్జి ఎక్కుతున్నాడు. కొద్ది క్షణాల్లో కనుమరుగైపోతాడు. అందుకో బంగారపు ముద్దలాంటి సూట్‌కేసుని'




ఎవరో కొరడాతో కొడుతున్నట్లు ఫీల్ అయ్యాడు.

'నీ అదృష్టం పండింది. నువ్వికపెద్ద పులిలా ధైర్యంగా సూట్‌కేసుని తీసుకుని వెళ్ళవచ్చును. నువ్వున్న ప్లాట్‌ఫారం కనబడకుండా రేపల్లె వెళ్ళే రైలు వస్తున్నది; గో మాన్, అదృష్టాన్ని కాలదన్నుకోకు.'

అతన్ని ఎవరో ముందుకి తోసినట్లయింది. వణికే చేతులతో సూట్‌కేసు అందుకున్నాడు. ఎడమచేత్తో గుండెని నిమురుకుంటూ కుడిచేత్తో సూట్‌కేసుని పట్టుకుని పరిగెత్తినంత పనిచేస్తూ పెద్ద పెద్ద అంగలతో ప్లాట్‌ఫారం దాటి బుకింగ్‌హాల్లోకి ప్రవేశించబోయాడు. కాని గేటు దగ్గర టికెట్ కలక్టర్ అటకాయించాడు. 'నేను గుంటూరు వెళ్దామనుకున్నాను. కాని యిప్పుడు అవసరం కనిపించడం లేదు. అందుకే టికెట్ రిటరన్ యిస్తున్నాను ...' అంటూ మాటలు నానుస్తూ టికెట్ చూపిస్తూ తడబడుతున్నాడు రామారావు. తడిసి ముద్దవుతున్న అతని దుస్తుల్ని. అతని చిన్న చిన్న కళ్ళల్లో లేత చిగురుటాకులా కదులుతున్న భయాన్ని దాచడానికి వ్యర్థ ప్రయత్నం చేస్తున్న పొడవైన జుత్తుని, మాటలు పెగల్ని పెదిమల్ని, నల్లబడుతున్న సున్నగా గీసిన గెడ్డాన్ని, వణుకుతున్న చేతిలో కదులుతున్న సూట్‌కేసుని, టికెట్ కలక్టర్ మార్చిమార్చి చూస్తూ అతగాడ్ని తోసుకుని వస్తున్న ప్రయాణీకుల వద్ద టికెట్స్ తీసుకుంటున్నాడు. అచేతనంగా రామారావు నెమ్మదిగా కదిలి టికెట్ కలక్టర్‌కి అనుమానం కలగకుండా వుండేందుకు బుకింగ్ ఆఫీస్ దగ్గరకివెళ్ళి ఒక క్షణం తటపటాయించి గబగబా బయటికి నడిచి రిక్షాయెక్కి 'బస్‌స్టాండ్‌కి' అని హెచ్చరించి 'అమ్మయ్యా' అంటూ గాఢంగా నిట్టూర్చాడు.

'ఏయ్ రిక్షా ఆపు' అని పిలుపు వినబడగానే రామారావు గుండె ఝల్లుమంది. సూట్‌వాలానా, టికెట్ కలక్టరా, అని అనుకుంటూ వెనక్కి తిరగలేక భయాందోళనతో బంగళాదుంపలా ఉడికిపోతున్నాడు. అంతలో ఒక పంగనామాలవాడు రిక్షా దగ్గరికి వచ్చి 'మీరా ... క్షమించండి మా అల్లుడు అనుకున్నాను' అంటూ తప్పు

కున్నాడు. 'పోనీ...పోనీ...రిక్షాని పోనీ' అంటూ అరిచాడు రామారావు. అయిదు నిమిషాల్లో రిక్షా బస్‌స్టాండుకి చేరింది. రిక్షావాడి చేతిలో అర్ధరూపాయి పెట్టి కదులుతున్న బస్‌ని విసురుగా, గాలిలా ఒక్క అంగలో అందుకున్నాడు. ఎక్కి ఎక్కడంతో బస్‌నంతా కలియజూశాడు. పట్టుమని రెండుపదుల ప్రయాణీకులు కూడా లేని ఆ బస్‌లో తనకి తెలిసిన వాళ్ళు ఎవరూ లేరని నిర్ధారణ చేసుకుని ఒక సీటుని ఆక్రమించి పెట్టెని జాగ్రత్తగా కాళ్ళదగ్గర పెట్టుకున్నాడు. ఒకసారి బలంగా గాఢంగా గాలి పీల్చాడు. ప్రక్క సీటులో కూచున్న ఆసామి ఎడమ చెయ్యి కిటికీ చువ్వలకి ఆన్చుకుని దర్జాగా చుట్ట త్రాగుతూ అర్ధనిమీలిత నేత్రాలతో రామారావుని పరిశీలించసాగాడు. ఆయన మోచేతులుదాటిన శుద్ధ ఖద్దరు చొక్కా ధరించాడు. ఏడుకొండలవాడి నామాలు. టూత్‌బ్రష్ మీసాలు. విప్రనారాయణ క్రాఫ్. నల్లగా, మొద్దుగా, పోత విగ్రహంలా వున్న ఆయన పళ్ళుమాత్రం తెలుపు. ఆయన నెమ్మదిగా వంగి రామారావు కాళ్ళక్రింద దొంగలా దాక్కొన్న సూట్ కేసుని గుచ్చి గుచ్చి చూడసాగారు. శరీరమంతా తేళ్ళు జెర్రిలు పాకినట్లు వణికిపోతున్నాడు రామారావు. పెట్టె హాండిల్ని కదిలిస్తూ 'ఈ పెట్టె ఎక్కడ కొన్నారండీ' అన్నారాయన.

'బెజవాడ...బెజవాడ...విజయవాడ'

'విజయవాడలో యిటువంటి డీలక్స్ సూట్‌కేసులు దొరకవే...అక్కడ లేవే—' అంటూ ఆయన అనుమానం వెలిబుచ్చుతూ రామారావు కళ్ళల్లోకి చూశారు. 'ఎంతకి కొన్నారు' అంటూ తిరిగి ప్రశ్నించారు.

రామారావుకి మాట పెగలటంలేదు. అతని మొహం నల్లబడుతోంది. చిన్నాభిన్నమైపోతున్న గుండెని చిక్కబెట్టుకుని తెలివిగా అన్నాడు.

'నేనిది కొనలేదు. నా ఫ్రెండ్ ప్రజెంట్ చేశాడు'

'అలాగా' అంటూ దీర్ఘం తీశారాయన.

ముందుసీటులో కూచున్న పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దొంగ వాసన పసిగట్టినట్లు వెనక్కి తిరిగి చూశాడు.

పంచప్రాణాలు గాలిలో కలిసిపోయి


లుంగీలకును
జేబురుమాళ్లకును

PALAYAKAT CO PVT LTD MADRAS
REGD. TRADE MARK
80s x 80s

మదరాసు పిళయకాట్ కంపెని,
ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు-1

మాయొక్క
శంఖు
మార్కు




PDSADL 1274TT

దురదని తరమండి!

అమృతాంజన్
డెర్మల్ ఆయింట్‌మెంట్

ఎక్జిమా • తామర • గజ్జి
వీటిని సురక్షితంగా, శీఘ్రంగా, చక్కగా పోగొడుతుంది.
ఇది అమృతాంజన్ లిమిటెడ్ వారి తయారింపే అని గుర్తు ఉంచుకోండి.



ధరించడానికి
తగినవస్త్రాలు?



ట్విన్ టస్కర్

1డిల్‌లు·పాప్లిన్‌లు·గాబర్డీన్‌లు
టస్సూర్‌లు మొదలైనవి

మధుర మిల్స్
మధురై, దక్షిణ ఇండియా

Bensons-1841 B-TEL



దీర్ఘ రోగులకు
ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము, హస్తప్రయోగము, అసంతృప్తి, ఉబ్బసము (దమ్ము), శోధ కాళ్లు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులకు పోస్టులు ద్వారా కూడా వైద్యము చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల. డా॥ పి. కుమారస్వామి
జీవన్‌: ఎం. బి. రోడ్‌ తెనాలి. ఫోన్‌: 551.
బ్రాంచి 9—డి, శివాజీ స్ట్రీట్‌, మద్రాసు—17

వాయిదాలపై ట్రాన్సిస్టర్



స్టాండర్డ్ (జపాన్ మాడల్) 3బ్యాండ్లు ఆల్ వరల్డ్ డబుల్‌స్పీకర్ ట్రాన్సిస్టర్ నైట్‌లాంప్‌లతో పది రూపాయల అనెల సరి వాయిదాలపై ప్రతీగ్రామానికి పంపబడును. ధర రు 240/-

METRO SALES(80) PB 2164 DELHI-7

# స్వయంకృతం

నట్లు ఒక క్షణకాలం నిర్జీవుడైనాడు రామారావు. కండక్టర్ 'ఎక్కడికి వెళ్లాలని' ప్రశ్నించడంతో బాహ్యలోకంలోకి వచ్చి బలహీనంగా 'గుంటూరు...గుంటూరు' అంటూ ప్లాకు జేబులువెతికి, ఆందోళనతో ఫాంట్ జేబులు తడుముకు,ని తిక్కగా తలగోక్కుని, చివరికి ఫాంట్ బాక్ పాకెట్‌లోని రూపాయినోటు తీసి యిచ్చాడు రామారావు. బస్‌లోని వాళ్ళంతా తనకేసే చూస్తూ వుంటే తల తిరిగి మూర్ఛ వచ్చినంత పనయింది అతనికి.

గుంటూరు బస్ స్టాండులో బస్ ఆగింది. ఆదుర్దాగా సూట్‌కేసు తీసుకుని బస్ దిగి గబగబా నడవసాగాడు తలవంచుకుని. అంతలో అతని భుజంపై పాము పాకినట్లయింది. ఆపాదమస్తకం వణికిపోతూ ప్రక్కకి తిరిగి చూశాడు. 'అగ్గిపెట్టె వుందా?' అంటూ అడిగాడో ఆగంతకుడు

'లేదు...లేదు...' అంటూ పది అడుగులు వేసేసరికి,

'ఆగరా ఆగు దొంగవెధవ...నా సూట్‌కేసు తీసుకుని పారిపోతావా? యిల్లు పొలం అమ్మి పిల్లకి పెండ్లి చేద్దామని పదివేలు పదిలంగా పెట్టెలో పెట్టుకుని ప్రయాణం చేస్తూవుంటే నన్ను మోసం చేసి పెట్టెనెత్తుకుపోతావా? యిప్పుడెక్కడికి పోతావు...దొరికావురా దొంగ' అంటూ మాటల తుపాకీని పేలుస్తున్న పిచ్చివాడ్ని తప్పించుకుని ఎక్కుపెట్టి వదిలిన బాణంలా బస్ స్టాండుదాటి రోడ్డుమీదికి వచ్చాడు రామారావు. ఎదురుబడిన రిక్షానెక్కి టాపు వేయించుకుని ఎక్కడికి వెళ్ళవలసినది చెప్పాడు. ముళ్ళపొదలా గుచ్చుకుంటున్నది సూట్‌కేసు అతగాడికి.

చిన్న ధర్మసత్రంలాంటి యింటిముందు రిక్షా ఆగీ ఆగడంతో ఒక్క దూకు దూకి పద్మవ్యూహంలోకి ప్రవేశిస్తున్న అభిమన్యుడిలా అయిదారు నాకిళ్ళు దాటి రెండు మూడు మెలికలు తిరిగి యింట్లోకి ప్రవేశించి 'అమ్మా అర్ధరూపాయి వుంటే యివ్వవే' అంటూ కేకవేశాడు రామారావు.

'పొద్దున్నే గదురా మూడురూపాయలు తీసుకున్నది. అప్పుడే ఖర్చు అయిందా?' అంటూ వంటింట్లోంచి సమాధానం యిచ్చింది అతని తల్లి.

'అమ్మా నేను పది పైసల టీ కూడా త్రాగలేదు. ఖర్చు అయింది మూడు రూపాయలు. ఏమని చెప్పను—' అని మనసులో అనుకుని 'ముందు అర్ధరూపాయి చూడు. రిక్షావాడి కివ్వాలి' అని అన్నాడు.

'రిక్షా ఏమిట్రా? ఆ పెట్టె ఏమిటి?' అంటూ సావిట్లోకి వస్తూ ఆరాతీయడం ప్రారంభించింది. అప్పటికే ఆ యింటి జనభా అతనిచుట్టూ చేరారు.

'అదంతా నీకు తరువాత చెబుతానులే—ముందు డబ్బులివ్వు' అంటూ విసుక్కున్నాడు.

'యిప్పుడెక్కడున్నాయిరా?' అంటూ సణుక్కుంటూ అయిదారు నిమిషాలకి ఇరవైనాణేల చిల్లర తెచ్చి యిచ్చింది.

ఆవిడ వచ్చేలోగా శ్రీమతి మాలతి కురిపిస్తున్న ప్రశ్నలవర్షంలో తడుస్తూ; సూట్‌కేసుని తమ్ముళ్ళ, చెల్లెళ్ళబారినుండి రక్షించుకుంటూ; రిక్షావాడి కేకలకి సమాధానం చెబుతూ సతమతమైపోయాడు.

రిక్షావాడికి డబ్బులిచ్చాకా తనకే ప్రత్యేకించిన తడికల గదిలోకి వెళ్తూ 'ఈ పెట్టె నా ఫ్రెండ్‌ది. హైదరాబాద్ నుండి నిన్ననే వచ్చాడు. అమరావతి వెళ్తూ పెట్టెకూడా ఎందుకని మనింట్లో వుంచమని నాకిచ్చాడు. రేపు వస్తాడు' అంటూ గుక్కతిప్పుకోకుండా అందమైన అబద్ధపుకథ వల్లించాడు. క్రొత్త పెట్టె చూడగనే కొడుకు ప్రయోజకుడైనాడని భ్రమించిన అతగాడి తల్లి కొంచం నిరుత్సాహపడి 'అది సరేలే సంబడం...వెళ్ళినపని ఏమయ్యింది?' అంది కొంచెం కటువుగా.

'మామూలే...మళ్ళీ పదిరోజుల తరువాత కనబడమన్నారు' అంటూ సులభంగా సమాధాన మిచ్చాడు.

'ఇంతోటి భాగ్యానికి మూడున్నర ఖర్చు? ఉద్యోగం వచ్చాకా ఎంత వెనకేస్తావో తెలీదుగానీ ముందు ఖర్చు మితిమీరి పోతున్నది—' అంటూ చేతులు తిప్పుకుంటూ వెళ్ళిపోయింది అతనితల్లి.

'అంతఖర్చు ఎందుకవుతుంది అత్తయ్యగారు. మహాఅయితే రూపాయిన్నర. లేకపోతే రెండు. మిగతాది మిత్రుడికి మెహర్బానీగా

ఖర్చుపెట్టి వుంటారు' అంటూ మాటలు పొగతీసింది మాలతి మూతివిరుస్తూ.

'అదికాదు లతా—' అంటూ సూట్‌కేసుని సురక్షితంగా తలుపు మూల పెట్టాడు.

'ఏదికాదు. ఈవేళ శ్రావణ శుక్రవారం. మీ నాన్నని అడిగి చీర కొంటా నన్నారు. చీరెకాదుకదా జాకెట్‌కి గతిలేదు. అంతదాకా ఎందుకు నాలుగు గాజులు వేయించుకుందామంటే నాదగ్గర నలభై పైసలు లేవు. అత్తయ్యగారిని అడిగితే అరవై ఆరాలు తీస్తుంది. మాపుట్టింటిని ఎద్దేవా చేస్తుంది అందుకే ఆవిడ్ని అడగను. గతిలేక గానుగ ఎద్దులా ఎందుకు బ్రతుకున్నానో తెలీదు' అంటూ కంట నీరు పెట్టుకుంది మాలతి.

'అదికాదు లతా' అంటూ ఆమెని దగ్గరకి తీసుకోబోయాడు. ఆమె దూరంగా జరుగుతూ 'నా దగ్గరకి రాకండి వొళ్ళు మండిపోతున్నది. నేను ఎన్నిరోజులనుండి అడుగుతున్నాను పదిపైసల పూలు తెమ్మని. తెచ్చారా? ఈ రోజు తెస్తానని డాంబికాలు పలికి వెళ్ళి మిత్రుడు కనబడగానే నన్ను మరిచిపోయారు. అవును లెండి నేనటు పుట్టింటివారికి యిటు మెట్టినింటికి భారమైపోయాను. అయినా పెళ్ళానికి పదిపైసలివ్వలేనివాళ్ళు పెళ్ళెందుకు చేసుకోవాలి? నేను గతిలేక ఆత్మహత్య చేసుకోలేక జీవచ్ఛవంలా పడి వుంటున్నాను—' అంటూ అతడ్ని కడిగి వేస్తూ కన్నీళ్ళు తుడుచుకుంటూవుంది మాలతి.

'కంట తడి పెట్టుకులతా. కష్టాలు కలకాలం వుండవు. నాకూ ఉద్యోగం వస్తుంది. మంచిరోజులు వస్తాయి. శుక్రవారం కంట తడి పెడితే లక్ష్మినిలవదు—' అతని మాటలకి అడ్డువస్తూ తీవ్రంగా అంది 'ఒకసారి బయటికి వెళ్ళిచూడండి రంగురంగుల చీరెలు కట్టుకుని పూలు పెట్టుకుని పేరంటానికి వెళ్తున్న మన పక్కింటివాళ్ళని చూడండి. అత్తయ్యగారు నన్నూ పేరంటానికి రమ్మంటుంది ఎలా వెళ్ళను— పెళ్ళినాటి పట్టుచీరె ఎన్ని సార్లు కట్టుకోను—'

'అయితే నువ్వు వెళ్ళడంలేదా?' అన్నాడు ఆలోచితంగా.

'ఎందుకు వెళ్ళడంలేదు. మీ అమ్మగారు ఊరుకుంటుందా? ఈ ముష్టిది కూడా వెళ్ళాలి గుప్పెడు శనగలుకోసం —నేనేంటి అంతా వెళ్తాం—' అంటూ ఆమె ఆవేశంగా ఆ గదినుండి నిష్క్రమించింది పమిటి చెంగుతో కళ్ళు తుడుచుకుంటూ, తల్లిదండ్రుల ఫోటో వంక చూస్తూ గాఢంగా నిట్టూర్చాడు రామారావు.

* * *

పరంధామయ్యగాడు పూర్వకాలపుమనిషి. సత్తెకాలపు సత్తెయ్యగారు. లంచం తీసుకోవడం పాపమంటారు. సిఫార్సులతో ఉద్యోగం వేయించుకోవడం తెలివితక్కువ అంటారు. ఏన్నోనీతులు చెబుతున్న ఎనిమిది పిల్లలతండ్రి అయిన పరంధామయ్యగారు పెద్దకూతురు పెండ్లి నిమిత్తం పెద్దకొడుకు రామారావుకి నాలుగువేలు కట్నం తీసుకుని పెండ్లిచేశారు. అప్పుడేం అడగలేక పోయాడు. రామారావు. నేనుకట్నం తీసుకుంటేగానీ అక్కయ్య పెండ్లికాదని సర్దిచెప్పుకున్నాడు. అప్పటికే అతను బి.ఎస్‌సీ. పాసైనాడు. కాని ఉద్యోగంలేదు. అతగాడు గత నాలుగు సంవత్సరాలనుండి ఆరు తాత్కాలిక ఉద్యోగాలు చేశాడుగాని స్థిరమైన ఉద్యోగం దొరకలేదు. పరంధామయ్యగారు నెలకి సంపాదించేది మున్నై పదులు, అందులో ఆరగురు పిల్లలు; ఉద్యోగంలేని కొడుకు; కోడలుపిల్లా; ఆయనగారు; ఆయన భార్యా బ్రతకాలి, ఎన్నో ఆర్థికబాధలు అనుభవిస్తున్న ఆ కుటుంబాన్ని భగవంతుడు ఒకే ఒక విషయంతో కరుణించాడు. ఎనిమిది పిల్లల తరువాత కుటుంబ నియంత్రణ ఆపులు పరచకపోయినా పరంధామయ్యగార్ని తొమ్మిది మంది పిల్లలతండ్రిగా తయారు చేయలేదు. మూడు సంవత్సరాలుగా కాపురం చేస్తున్నా మాలతిని తల్లిని కానివ్వలేదు.

మాలతి మంచి గంధంలాంటిది. మల్లెపువ్వులాంటిది. తన పరిమళంతో పది మందిని పరవశింప చేయాలనే తత్వంగలది. ఆమె అందమయింది. ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేయడానికి అందరూ గుర్తించడానికి తగిన ఆడంబరాలు లేవని ఎప్పుడూ ఆవేశపడుతూ వుంటుంది. రామారావు నిరాడంబరుడు. నిర్వికారుడు. ఉద్యోగంకోసం అప్లికేషన్స్ పెట్టడానికి పోస్టుఖర్చులు కూడా తండ్రిని అడగలేని అవిటివాడు. కాని పెళ్ళాంపోరు, కుటుంబ ఆర్థిక పరిస్థితి, తడిగుడ్డలతో గొంతులు కోసే నయవంచకుల నంమంత అతడ్ని పిచ్చివాడిలా చేసి దొంగలా మార్చింది.

* * *

పక్కింటి గోడగడియారం ఆరుగంటలు కొట్టింది పేరంటానికి వెళ్ళారు అందరూ.



వీధి తలుపు గడియపెట్టి లైట్ వెలిగించి మలకమంచం వాల్చిదిండుపై జనరల్ నాలెడ్జి పుస్తకంపడేసి గబగబా తడికల గదిలోకి వెళ్ళి సూట్‌కేసు మూత అట్లకాడ సహాయంతో తీశాడు రామారావు అదుర్దాగా పెట్టెనంతా కెలికాడు. అతని ఉత్సాహంపై చన్నీళ్ళు చల్లినట్లయింది. పెట్టెలో ఒకటెరి కాటన్ వైట్‌సూట్, బనీన్లు, డ్రాయర్లు, లుంగీ, ఒకఫైలు. డైరీ చెక్కుపుస్తకం మినహాయించి యింకేమీలేవు అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. యాదాలాపంగా డైరీమీద సి. జాన్. జనరల్ మేనేజర్, ఎ. బి. సి. కంపెని మద్రాసు అని చూడగానే అతని కళ్ళముందు మెరుపు మెరిసినట్లయింది. ఆత్రుతగా ఫైలుచదివాడు అతని కళ్ళల్లో నీళ్ళసుడులు తిరిగాయి, గుండెలు వడి వడిగా కొట్టుకున్నాయి క్షణకాలం చలన రహితుడైనాడు. కళ్ళార్పకుండా తిరిగి తిరిగి ఆ ఫైలులో కాగితాలు చదువుతున్నాడు. ఆఫైలు అంతా అతనికళ్ళల్లో కనబడుతోంది. అతనికళ్ళల్లో రెటినాపై ఏర్పడిన ఆ ఫైలు కథయిది.

# స్వయంకృతం

ఎ బి సి కంపెనివారి ప్రధాన కార్యాలయం మద్రాసులో వుంది. దాని ఆంధ్రా సర్కిల్ ఆఫీసు గుంటూరులో వుంది. ఆ బ్రాంచి ఆఫీసులో ఒక రిప్రజంటెటివ్ పోస్టు ఖాళీగా వుంది. ఆ ఖాళీ పూర్తి చేయడానికి బ్రాంచి మేనేజర్ మాధవయ్య జరిపిన తతంగమంతా ఆ ఫైలులో వుంది. పత్రికలలో వేసిన ప్రకటనకి పది వందల అప్లికేషన్స్ వచ్చాయి. కాని నలభైమందికి మాత్రం వ్రాత పరీక్ష ఏర్పాటు చేసి ఆవడపోతలో మిగిలిన ఆరుగురికి ఇంటర్వ్యూ జరిపి, పి. రామారావుని (తండ్రి శ్రీ పి. పరంధామయ్య) సెలక్టు చేసినట్లు అతగాడికి అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ యివ్వడానికి అనుమతి యిప్పించ వలసినదిగా కేంద్ర కార్యాలయాన్ని కోరాడు బ్రాంచిమేనేజర్ మాధవయ్య. కేంద్రకార్యాలయం వారు ఫైలుసంతా పరిశీలించి పి. రామారావుకి అపాయింట్‌మెంట్ ఆర్డర్ యివ్వమని బ్రాంచి మేనేజర్‌కి హుకుం జారీ చేశారు. అదీ కథ!


ఫైలు సవ్యంగా బ్రాంచి మేనేజర్ మాధవయ్య దగ్గరికి వెళ్ళి వుంటే వెంటనే అపాయింట్‌మెంట్ ఆర్డర్స్ వచ్చేవి రామారావుకి. నాలుగువందల రూపాయల ఉద్యోగిస్తుడిలా నవ్వుతూ కాలక్షేపం చేసేవాడు. కాని ఆ ఫైలు యిప్పుడు అతని చేతిలో వుంది. అందుకే నీళ్ళు కారిపోతున్నాయి. అతని నవనాడులు జివ్వుమని లాగుతున్నాయి. కర్తవ్యం బోధపడటం లేదు. కారణం అతను దొంగ! యిక ఉద్యోగం రాదు. ఏ మొహం పెట్టుకుని సూట్‌కేసుని జనరల్ మేనేజర్‌కి అప్పగిస్తాడు? తప్పు క్షమించమని కాళ్ళావేళ్ళా పడితే సి. జాన్ కరుణిస్తాడా? అతను ఆలోచిస్తున్నాడు. కరుణించడు ఉద్యోగం యివ్వడు. పోలీసులకి అప్పచెబుతాడు. తన మచ్చ అందరికీ కనబడుతుంది. కుటుంబ భవిష్యత్ మరింత అధ్వాన్నమైపోతుంది. తనిప్పుడేం చేయాలి? సూట్‌కేసు సంగతి బయటపడితే తల్లిదండ్రులు ఈసడిస్తారు. భార్య దులిపి పారేస్తుంది యిప్పుడు ఆ సూట్‌కేసు పెద్ద వైట్ ఎలిఫెంట్‌లా తయారయింది అతనికి. తేలుకుట్టిన దొంగలా అన్యమనస్కుడై ఆలోచిస్తున్నాడు. యిప్పుడు ఏం చేయాలి? ఏం చేయాలి? అతని మనసులో తుఫాన్. అంతలో వీధి తలుపు చప్పుడయింది.

హడావిడిగా పెట్టెసర్ది అటకమీదికి విసిరివేశాడు. ఇప్పుడు అతనిపై అతనికి అసహ్యం వేస్తున్నది. భారంగా అడుగులు వేస్తూ తలుపులు తీశాడు.

'అప్పుడే తెనాలినుండి వచ్చావా? వెళ్ళిన పని ఏమయింది?' అంటూ చెప్పులు విడుస్తూ ప్రశ్నార్థకంగా చూశారు పరంధామయ్యగారు. రామారావు జవాబు చెప్పలేదు. పిచ్చివాడిలా శూన్యంలోకి చూస్తూ నించున్నాడు.

'మళ్ళీ రమ్మన్నారా? అంతేలే... అంత గాక యింకేమవుతుంది. ఇప్పుడే మాధవయ్య కనబడ్డాడు—' అంటూ బట్టలు విప్పి లుంగీ కట్టుకున్నారు. నిరక్తిగా వింటున్నాడు రామారావు.

'నిన్ను సెలక్టు చేశాడుట.' అంటూ కుర్చీలో కూచుని తన మాటలకి కొడుకు




ఏమీ అడుర్దావడక విశ్చలంగా వుండటం గమనించి 'ఏం నీకు కూడా తెలిసిందా?' అన్నారాయన కళ్ళు చిట్లించి 'ఏమిటి నాన్నా...ఏమిటి?' అన్నాడు వరాకుగా.

'అదే... అదే... జనరల్ మేనేజర్ పి. జాన్‌గారి లెదరు సూట్‌కేసుని తెనాలి ప్లాట్‌ఫారంమీద ఒక దొంగవెధవ పెద్ద మనిషి ఫోజులో కాజేసాడుట. మన తల రాత బాగుంటే ఈ దొంగతనం జరిగేది కాదు—' కాంతివంతమైన తండ్రి కళ్ళ ల్లోకి చూడలేక అసలు విషయం లాగాలని రామారావు నేలమాపులు చూస్తూ ప్రశ్నిం చాడు 'అపాయింట్‌మెంట్ ఆర్డర్సు లివ్వడిస్తామన్నారు మాధవయ్యగారు?'

'ఇంకేం ఆర్డర్స్. బుగ్గిలో ఆర్డరు. మ దాసు జనరల్ మేనేజర్‌గారు ఈ బ్రాంచి ఇనస్పెక్షన్‌కివస్తూ ఆ ఇంటర్వ్యూ ఫైలుకూడా తెచ్చారుట. అది బాక్సులో వుంది. మన పాలిటి శనిదేవత ఆవరించిన ఆ భిక్షుడు ప్లాట్‌ఫారంమీద యింకేసీ పెట్టెలు లేనట్లు ఆయనగారి సూట్ కేసునే తస్కరించాడు. మళ్ళీ కథ మొద టికి వచ్చింది. రెండుమూడురోజులలో తిరిగి ప్రకటన చేస్తారుట. మళ్ళీ నిన్ను అప్లయిచేయమన్నారు మాధవయ్య—' అన్నారు విసుగ్గా పరంధామయ్యగారు. వెక్కివెక్కి ఏడుస్తున్నాడు రామారావు.

'అదేమిట్రా ఏడుస్తున్నావు. ఏం చేస్తాం మనకర్మ. అనుభవించాలి తప్పదు. ఆ దొంగ వెధవకి మాత్రం మన ఉసురు తగలదూ? వాడుమాత్రం ఏం బాగుపడు తాడు. సర్వనాశనమైపోతాడు. నోటిదగ్గరకి వచ్చిన 'కూడు'ని లాగినవాడు కుష్ఠు రోగంతో క్రుంగిపోతాడు' అంటూ ఆవేద నతో, ఆక్రోశంతో తిడుతున్నారు పరంధా మయ్యగారు. యాదృచ్ఛికంగా చేసిన తప్పుడు పనికి పర్యవసానం మౌనంగా అనుభవిస్తున్నాడు రామారావు, ఆ సూట్ కేసుని ఎలా వదిలించుకోవాలో ఆలోచిస్తూ దిక్కులు చూస్తున్నాడు. ●

# రత్నాలను గురించి



ధర్మపథం: బులుసు వేంకటరమణయ్య

విలువగల వాటిలో మిక్కిలి విలువైనవి రత్నాలు తొమ్మిది. అవి — వజ్రం, వైడూర్యం, గోమేధికం, పుష్యరాగం, పద్మరాగం, మరకతం, నీలం, ప్రవాళం, మౌక్తికం అనేవి. వీటిలో ప్రవాళమంటే పగడం. మౌక్తికమంటే ముత్యం. తక్కినవి మణిభేదాలు.

ఇవి గొప్ప ఐశ్వర్యం గలవారే సంపా దించ వీలగుతుంది. నకిలీ రత్నాలు కాకుండా అసలైన వాటిని పెద్ద పెద్ద శ్రీమంతులు, మహారాజులు మాత్రమే సంపాదించ గలుగుతారు.

నిలువగల యీ రత్నాలు ఎక్కడ ఉన్నా, వాటిని ఎంత శ్రమపడి అయినా సంపాదించ డానికి పూర్వం రాజులు ప్రయత్నించేవారు; కృతార్థులూ అయేవారు. దాన్నిబట్టే 'రత్నహారీ తు పార్థివః' అనే నానుడి ఏర్పడింది.

'రత్న' శబ్దానికి రత్నమనే అర్థం కాకుండా మరొక అర్థమున్ను ఉన్నది. ఆయా జాతి వస్తువులలో శ్రేష్ఠమైన దాన్ని కూడా రత్నమని అంటారు. పురుష రత్నమంటే పురుషులలో శ్రేష్ఠుడు, కాంతా రత్నమంటే స్త్రీలలో ఉత్తమురాలు. ఈ విధంగానే వస్తువులున్నూ.

అందువల్లనే పూర్వకాలంలో ప్రభువులు రత్నాలతోపాటు ఆయా వస్తువులలో అత్యుత్తమం అయిన వాటిని కూడా సంపాదించేవారు. 'రత్నహారీ చ పార్థివః' అనే దానికి వస్తురత్నాలను సంపాదించే వాడని కూడా అర్థం చెప్పవలసి ఉన్నది. ఈ వస్తు రత్నాలు ఉన్నప్పుడే ప్రభువుల ప్రభుత్వం పరిపూర్ణమయి ఉండేది.

ఆ రత్నాలు పధ్నాలుగని యీ శ్లోకం చెపుతున్నది—

'గజవాజి రథ స్త్రీసు
నిధి మాల్యాంబర ద్రుమాః
శక్తి పాశ మణి ఛత్ర
విమానాని చతుర్దశ.'

ఏనుగులు. గుర్రాలు, రథాలు, స్త్రీలు, నిధులు, మాల్యాలు, వస్త్రాలు, చందనము సంపద, శక్తి, పాశం, మణులు, ఛత్రాలు విమానాలు— వీటిలో ఉత్తమ మయినవి పధ్నాలుగు రత్నాలని దీని అభిప్రాయం.

రాజ్య పరిరక్షణానికీ, రాజభోగాలకూ ఇవి అవసరమైనవే!

బుద్ధుని చరిత్ర గ్రంథాలలో అతి ప్రాచీనమైన లలిత విస్తరంలో మాత్రం ఏడు రత్నాలే చెప్పబడి ఉన్నవి. అవి — చక్రరత్నం, హస్తి (గజ) రత్నం, అశ్వరత్నం, స్త్రీ రత్నం, గృహరత్నం, పరిణాయకరత్నం అనేవి.

అభిప్రాయంలో భేదం ఉన్నా రాజులు తమ రాజ్యం స్థైర్యంగా ఉండడానికి ఈ రత్నాల్ని సంపాదించడం తమ ధర్మంగా అవి సాధించేవారు. ●